స్పందన ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు : ఎస్‌పి

చిత్తూరు అర్బన్ : స్పందన ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దని ఎస్‌పి రిషాంత్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం పలు ఫిర్యాదులను స్వయంగా తీసుకున్నారు. ఫిర్యాదులపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం మొత్తం 24 ఫిర్యాదులు అందాయి.

అంతర్ రాష్ట్ర రహదారి మరమ్మతులపై ధ్వజం

మండల సర్వసభ్య సమావేశంలో ఎఇపై మండిపాటు

ప్రజాశక్తి - యాదమరి

కాంట్రాక్టర్ వద్ద భారీ స్థాయిలో ముడుపులు తీసుకుని అంతర్ రాష్ట్ర రహదారి మరమ్మతు పనుల పర్యవేక్షణ గాలికి వదిలేసారని సభ్యులు ఆర్ అండ్ బి ఏఈ ఆది కేశవులుపై ధ్వజమెత్తారు. సోమవారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జడ్పీ వైస్ చైర్మన్ బి.ధనుంజయ రెడ్డి హాజరయ్యారు . ఈ సందర్భంగా తెల్ల రాళ్లపల్లి గ్రామ సర్పంచ్ భజలింగం మాట్లాడుతూ చిత్తూరు గుడియాత్తం అంతర్రాష్ట్ర రోడ్డు మరమ్మతుకు ప్రభుత్వం 45 లక్షల రూపాయలు నిధులు కేటాయిస్తే జోడి చింతల నుండి కాశిరాల వరకే మరమ్మతులు చేశారన్నారు. చేసిన మరమ్మత్తులు నాశిరకంగా ఉండడంతో వేసిన పది రోజులకే మరలా గుంతల మయం అయ్యిందని సభ దష్టికి తీసుకొచ్చారు. తమిళనాడు సరిహద్దు కనికాపురం వరకు రోడ్లల్లో ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పెద్ద పెద్ద గోతులుగా ఏర్పడి ప్రమాదాల బారిన పడుతున్నామని ఈ పనులు కూడా వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారుల దష్టికి తీసుకెళ్లారు. ఆర్ అండ్ బి ఏ ఈ ఆది కేశవులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మంజూరైన 45 లక్షల నిధులు రోడ్డు వేసేసామని, మిగిలిన రోడ్డు వేయాలంటే ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన వెంటనే వేస్తామని సభ్యుల దష్టికి తీసుకెళ్లారు. రోడ్డు పూర్తిస్థాయిలో వేసేందుకు 6.5 కోట్ల తో అంచనాలు తయారు చేసి కలెక్టర్ దష్టికి నిధులు మంజూరైన వెంటనే పనులు చేపట్టేందుకు టెండర్లు పిలుస్తామని తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులు కాంట్రాక్టర్ దగ్గర మామూళ్లు తీసుకొని నాసిరకంగా పనులు చేపట్టడం వల్లే వేసిన నెల రోజులకే రోడ్లు మరలా గుంతలమయమయ్యిందన్నారు. కాశి రాళ్ల, కొత్తూరు వద్ద బ్రిడ్జి మరమ్మతులు గురయ్యిందని, మరమ్మతులు చేపట్టాలని కాశి రాళ్ల ఎంపిటిసి దుర్వాసులు అధికారులు దష్టికి తీసుకెళ్లారు. లేకుంటే బ్రిడ్జ్ కూలిపోయే పరిస్థితి నెలకొంటుందని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. పంచాయతీరాజ్ ఏ ఈ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గడపగడపకు ప్రోగ్రాం లో మంజూరైన పనులు వెంటనే చేపట్టాలని, లేకుంటే ఆ నిధులు వెనక్కి వెళ్లిపోతాయని ప్రజా ప్రతినిధుల దష్టికి తీసుకెళ్లారు. మండల పరిధిలోని సచివాలయాలు భవనాలు, హెల్త్ క్లినిక్లు, ఆర్ బి కే రైతు భరోసా కేంద్రాలు, రెండు నెలల్లో పూర్తి చేయాలని కోరారు. ఎంపీడీవో శివరాజ్ మాట్లాడుతూ జగనన్న హౌసింగ్ కాలనీలో ఇంకా నిర్మాణాలు ప్రారంభించకుంటే అలాంటి లేఔట్లను గుర్తించి వారి పట్టాలను రద్దుచేసి వేరొకరికి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ చైర్మన్ హరి నారాయణ రెడ్డి రవీంద్ర, తాసిల్దార్ హనుమంతు, ఎంపీడీవో శివరాజ్, యాదమరి ఎస్సై సుమన్ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలకు యజమాన్య హక్కు పత్రాలు

జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి

ప్రజాశక్తి - చిత్తూరు

గ్రామాలలోని ఇళ్ళకు, ఇళ్ళ స్థలాలకు యాజమాన్య హక్కులను ఖరారు చేసేందుకు రూపొందించిన కార్డులను పంపిణి చేసే ఉద్దేశంతో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం - స్వామిత్వ అను కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగినదని జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. అక్టోబర్ 11, 2020 న ప్రారంభించిన స్వామిత్వ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఇల్లు ఖాళీ స్థలాలను డ్రోన్ ద్వారా సర్వే చేయించి ఆస్తి హక్కులను అందజేయడం జరుగుతుంది. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో ఇళ్ళు, ఖాళీ స్థలాలకు యాజమాన్య హక్కులు కల్పించి, యాజమాన్య ఆస్తి ధవపత్రం కార్డులు జారీ చేయబడునని, ఈ హక్కు పత్రాల ద్వారా ప్రజలు తమ ఆస్తులను పునర్నిర్మాణం చేసుకోవచ్చని, బ్యాంకుల్లో తనఖా ఉంచి రుణాలు పొందవచ్చని, క్రయ విక్రయాలు జరుపుకోవచ్చని, తమ వారసులకు, బంధువులకు దాన విక్రయ సర్వాధికారాలు బదిలీ చేసుకోవచ్చు నని , జిల్లాలోని 822 గ్రామాలలో స్వామిత్వ సర్వే ప్రారంభించగా 35 గ్రామాలలో ప్రక్రియ పూర్తి కాగా, 17 గ్రామాలకు హక్కు పత్రాలు సిద్ధంగా ఉన్నాయని, గ్రామ పంచాయతీలలో జరుగుతున్నస్వామిత్వ సర్వే కొరకు గ్రౌండ్ ట్రూతింగ్ నోటీసులు జారీ చేసిన సమయము నందు సంబంధిత యజమానులు అందుబాటులో ఉండి, వారి ఆస్తులకు సంబంధించిన దవీకరణ పత్రాల నకళ్లను అందజేసి సర్వే బందానికి సహాకరించాలని జిల్లా పంచాయతీ అధికారి తెలియ జేశారు.

ఎపి కోస్టల్ జోన్ మేనేజిమెంట్ సభ్యునిగా జి.శ్రీనివాసులు

చిత్తూరు అర్బన్ : ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజిమెంట్ సభ్యునిగా జడ్‌పి ఛైర్మన్ జి.శ్రీనివాసులును నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో మూడేళ్ల పాటు కొనసాగుతారు. ఈ అథారిటీకి గుంటూరులో ప్రధాన కార్యాలయం ఉంది. కోస్టల్ జోన్ మేనేజిమెంట్ ప్లాన్ కింద వచ్చే ప్రాజెక్టులను పరిశీలించి, అనుమతుల కోసం సంబంధిత అధికారిక సంస్థలకు సిఫార్సు చేస్తారు. మంత్రి పెద్దిరెడ్డికి, ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆధునిక టెక్నాలజీతో పారిశుద్ధ్య నిర్వహణ

టీటీడీ జెఈవో సదా భార్గవి

ప్రజాశక్తి - తిరుమల

ప్రపంచ ప్రఖ్యాత ధార్మిక క్షేత్రమైన తిరుమలకు లక్షలాది మంది భక్తులు వస్తుంటారని, ఇందుకోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని టీటీడీ జెఈవో సదా భార్గవి తెలిపారు. తిరుపతిలోని శ్వేత భవనంలో సోమవారం శుద్ధ తిరుమల - సుందర తిరుమల కార్యక్రమంపై ఒకరోజు వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెఈవో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం తిరుమలలో నిరంతరాయంగా శుద్ధ తిరుమల - సుందర తిరుమల కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. తిరుమలతోపాటు తిరుపతిలోని టీటీడీ సంస్థల వద్ద మరింత మెరుగ్గా పారిశుద్ధ్య నిర్వహణ ఎలా చేపట్టాలనే విషయంపై నిపుణుల సూచనలు స్వీకరించేందుకు ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందుకోసం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి నిపుణులను ఆహ్వానించినట్టు చెప్పారు. టీటీడీ ఆరోగ్య విభాగం అధికారులు, సిబ్బంది ఈ వర్క్‌షాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త జొన్నలగడ్డ రామమూర్తి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సలహాదారు డా. జయప్రకాష్ సాయి, గ్రేటర్ విశాఖపట్నం కార్పొరేషన్ అదనపు మున్సిపల్ కమిషనర్ డా. వి.సన్యాసిరావు, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన జెఎస్ఆర్.అన్నమయ్య, సింగపూర్‌లోని ప్లానెట్‌వైజ్ సంస్థ వ్యవస్థాపకులు కె.అనిల్‌కుమార్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ పి.రవి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్వేత భవనంలో మెరుగ్గా పారిశుద్ధ్య విధులు నిర్వహించిన 12 మంది కార్మికులను జెఈవో సన్మానించి బహుమతులు అందజేశారు. అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఎస్ఇ-2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీదేవి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, అదనపు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

మెరుగైన పారిశుధ్యం నిర్వహణకు రాష్ట్రవ్యాప్తంగా సలహాలు సూచనలు స్వీకరిస్తూ....పారిశుధ్య కార్మికురాలికి సత్కారం

ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

ప్రాంతీయ వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన తిరుపతి నందు జాతీయస్థాయిలో వ్యవసాయ శాస్త్రవేత్తకు ప్రకతి వ్యవసాయంపై నిర్వహిస్తున్న శిక్షణ భాగంలో వేమూరులో ప్రకతి వ్యవసాయం సాగు చేస్తున్న అయ్యప్ప నాయుడు పొలాలను శాస్త్రవేత్తలు సందర్శించారు. అయ్యప్ప నాయుడు తన పొలాలలో పాటిస్తున్న ప్రకతి వ్యవసాయ పద్ధతులు గూర్చి శాస్త్రవేత్తలకు వివరించారు . దేశి వరి సాగు, పలు పంటల విధానంలో ఏటీఎం మోడల్, మల్బరీ, మామిడిలో పచ్చి రొట్టి పంటల సాగు వర్షపు నీటి పరిరక్షణకు బౌండ్రి ట్రెన్సెస్, పారం పాండు, మొక్కలు ఆరోగ్యకరంగా పెరగడానికి చీడపీడల నివారణకు వినియోగిస్తున్న కషాయాలు, జీవామతం మొదలగు అంశాలు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని శాస్త్రవేత్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు డాక్టర్ కష్ణారెడ్డి, భార్గవ్ రామిరెడ్డి , జిల్లా డిపిఎం షణ్ముగం, ప్రకతి వ్యవసాయ పరిశోధకురాలు మౌనిక, మాస్టర్ ట్రైనర్ శ్రీదేవి, పట్టాభి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబ ఆరోగ్య సమస్యనూ తీర్చాలి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్

రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో ఉన్న వారి ఆరోగ్య సమస్యలు నయం అయ్యే వరకూ వారికి చేదోడుగా ఉండేందుకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో అన్ని జిల్లాల కలెక్టర్ లతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు చిత్తూరు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్, డి సి హెచ్ ఎస్ డా. రాజశేఖర్ రెడ్డి, డి ఐ ఓ, జేఏఎస్ నోడల్ అధికారి డా. రవి రాజు పాల్గొన్నారు. 2024 జనవరి 1 నుండి క్రమం తప్పకుండా క్యాంపు లను నిర్వహించాలని, ప్రతి నెల ఒక్కో మండలంలో 4 క్యాంపు లు నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సమన్వయం తో పని చేయడం ద్వారా గర్భిణీలు, బాలింతలు, కౌమార దశలలో ఉన్న బాలికలలో రక్త హీనత నివారణకు కషి చేయాలన్నారు. నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు లు రూరల్ మండలాల్లో 464, అర్బన్ పరిధిలో 30 మొత్తం 494 క్యాంపు లు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం జరిగిందని, ఇందులో ఇప్పటి వరకు రూరల్ లో 462, అర్బన్ లో 26 మొత్తం 488 క్యాంపు లను నిర్వహించడం జరిగిందని తెలిపారు.

బిఎల్‌ఒలు అందుబాటులో ఉండాలి : కమిషనర్

చిత్తూరు అర్బన్ : ప్రత్యేక ఓటరు నమోదు రోజుల్లో బిఎల్వోలు సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో నిర్దేశించిన సమయంలో కచ్చితంగా అందుబాటులో ఉండాలని ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ స్పష్టం చేశారు. షర్మన్ బాలికల పాఠశాలలోని 26, 45, 47, 50 పోలింగ్ కేంద్రాల్లో నవంబర్ 4, 5వ తేదీల్లో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాలు జరుగుతున్న తీరును ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, సీఎంఎం గోపి, బిఎల్వో లు పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు పౌరుల బాధ్యత

18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పౌరులు ఓటరుగా నమోదు చేసుకోవడం ఒక బాధ్యతగా గుర్తించాలని ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. సోమవారం చిత్తూరులోని రుక్మిణి కష్ణస్వామి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల సవరణ -2024 లో భాగంగా 18 సంవత్సరాలు పూర్తయిన వారికి ఓటరుగా నమోదు, అవగాహన కార్యక్రమంలో ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... విద్యార్థులు ఇప్పటివరకు ఓటు హక్కు, పార్లమెంట్, అసెంబ్లీ వంటి అంశాలను పుస్తకాల్లో చదువుకొని ఉంటారని, ప్రస్తుతం 18 సంవత్సరాలు పూర్తయినందున ఇక ఒక బాధ్యతాయుత ఓటరుగా మారాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం మొదటగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు నమోదు చేసుకోవడం ద్వారా మనల్ని పరిపాలించే వారిని ఎన్నుకునే అవకాశాన్ని పొందుతారన్నారు. జనవరి 1 , 2024 కు 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే వారంతా కచ్చితంగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఇందుకోసం కళాశాల స్థాయిలోనే అధికారులు, బిఎల్వోలు అందుబాటులో ఉంటారన్నారు. ఫారం -6 దరఖాస్తులను పూర్తిచేసి ఓటు హక్కు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు, ఆర్వో గోపాలకష్ణ వర్మ, ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

కులగణనలో సంచార జాతుల ఆప్షన్ పెట్టాలి

చిత్తూరు అర్బన్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న కులగణనలో సంచార, అర్ధ సంచార విముక్తుల జాతుల ఆప్షన్ పెట్టాలని సంచార జాతుల అభివద్ధి మండలి రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద జయలక్ష్మి కోరారు. సోమవారం ఈ మేరకు చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ నేటికీ బీసీ కులాలలో అట్టడుగున దీనమైన పరిస్థితిలో ఉన్న అర్థ సంచార జాతుల కులాల ఉన్నాయని బీసీ కులగనన చేసేటప్పుడు సంచార జాతుల ఆప్షన్ ఏర్పాటు చేసి జనాభాను ప్రత్యేకంగా గణన చేయాలన్నారు. ప్రభుత్వ ఇస్తున్న సంక్షేమ పథకాలు ఇతర రుణాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. కాటికాపరి , గంగిరెద్దుల, పాముల బుడబుక్కల, దాసరి, మొండి బండ, జోగి పిచ్చిగుంట్ల వీర ముష్టి కులాలలో కొంతమంది నేటికి చెట్ల కింద, మురికివాడలో, రైల్వే ట్రాక్ల కింద దుర్భరంగా జీవిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి కుమార్ కష్ణమూర్తి అర్జునయ్య పాల్గొన్నారు.

వేగంగా స్పందన వినతుల పరిష్కారం : కమిషనర్

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అందే వినతులను వేగంగా పరిష్కరించాలని కమిషనర్ డా.జె అరుణ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అందిన వినతులపై అక్కడికక్కడే అధికారులతో చర్చించారు. సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గతవారం అందిన వినతుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. సోమవారం నాటి స్పందన కార్యక్రమంలో ఇంజనీరింగ్ -1, పట్టణ ప్రణాళిక విభాగం - 1 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్ పాల్గొన్నారు.

నేడు రైతులకు రూ.94.29 కోట్లు లబ్ధి

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

రాష్ట్రంలోని రైతులకు ఆర్థిక చేయూత అందించేలా పెట్టుబడి సాయం కింద వరుసగా 5వ సంవత్సరంలో రెండో విడతగా శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నుండి వైఎస్ఆర్ రైతు భరోసా, పిఎం కిసాన్ 2023-24 నగదును ముఖ్యమంత్రి బటన్ నొక్కి జమ చ్యేనున్నారని కలెక్టర్ ఎస్.షన్మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా సచివాలయంలో మంత్రులు, జడ్‌పి ఛైర్మన్ ఆధ్వర్యంలో రైతులకు 94.29 కోట్లు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు.

ప్రైవేట్‌లో డెంగీ పేరుతో చికిత్స

లక్షల్లో జ్వర పీడితులకు బిల్లు

పట్టించుకోని 'జగనన్న ఆరోగ్య సురక్ష'

పారిశుధ్య లోపం

పల్లెల్లో జ్వరం

ప్రజాశక్తి - బాలాయపల్లి

పల్లెల్లో జ్వరపీడితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నారు. బాలాయపల్లి మండలంలోని మన్నూరు మిట్ట గ్రామస్థులను విష జ్వరాలు దడ పుట్టిస్తున్నాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ జబ్బున పడుతున్నారు. దీంతో ప్రవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. మండలంలో ఏ గ్రామానికి వెళ్లినా జ్వరాలతోనే జనం కనిపిస్తున్నారు. 'జగనన్న ఆరోగ్య సురక్ష పథకం' కారణంగా వైద్యాధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇక గ్రామాల్లో పారిశుధ్యం లోపించడంతో విష జ్వరా లు ప్రబలుతున్నాయని బాధితులు వాపోతున్నా రు. మన్నూరు మిట్ట గ్రామానికి చెందిన ఒప్పతొట్టి చిరంజీవి కుటుంబంలో ఆరుగురు ఉంటే చిన్న పెద్ద తేడా లేకుండా వరసపెట్టి జ్వరాలు వచ్చాయి. ప్రవేట్ వైద్యశాలకు వెళ్లడంతో కణాలు తక్కువగా ఉన్నాయని చెప్పడంతో డెంగ్యూ జ్వరం వచ్చిందని భయపడి సుమారు లక్ష రూపాయలు ఆస్పత్రికి చెల్లించాల్సి వచ్చింది.

మన్నూరు మిట్ట గ్రామంలో రెండు వారాలుగా జ్వరాలు అదుపు కాకపోవడంతో స్థానికులు భయందోళనకు గురవుతున్నారు. గత నెల నుంచి జ్వరాలు భారిన పడుతున్నా వైద్యాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. ఈ గ్రామంలో దాదాపు 200 మంది జీవనం గడుపుతున్నారు. దాదాపు 30 మందికి పైగా విషజ్వరాల బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇక గ్రామంలో పారిశుద్ధ్యం పనులు చేపట్టిన దాఖలాలు లేవు. పారిశుద్ధ్యం లోపించి రాత్రయితే దోమల బెడద అధికంగా ఉంటుంది.

పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండటమే విషజ్వ రాలు ప్రబలేందుకు కారణమవుతోంది. ఈగ్రామంలో 70 నివాసగహాలు ఉన్నాయి. 200 మంది నివశిస్తున్నారు. వర్షపు నీరు నిలిచి ఆ నీరు మురిగి దుర్గందమైన వాసన. ఇక మురుగు కాలువ వ్యవస్థ లేదు. దీంతో ఇళ్ల ముందే మురుగు నీరు నిలిచి అస్తవ్యస్తంగా ఉంది. ఇక ఇళ్ల చుట్టు ముళ్ళ కంప చెట్లు వల్ల దోమలకు అవాసంగా మారింది. ఇక అనేక చోట్ల నీళ్ల నిలిచి దోమల స్వైర విహారం చేస్తున్నాయి. జ్వరాలతో వద్ధులు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు.

ఎంపిడివోకు సన్మానం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపిడివో ప్రేమ్‌కుమార్‌ను సోమవారం పలువురు వైసిపి నాయకులు కలిశారు. ఈ సందర్భంగా శాలువలతో సత్కరించారు. మండల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. నాయకులు పద్మనాభరెడ్డి, బండి హేమ సుందర్‌రెడ్డి, లోకనాథరెడ్డి, మునికృష్ణారెడ్డి, శివాజి, బొజ్జారెడ్డి, పెద్దిరెడ్డి, జగదీష్‌రెడ్డి, మనోహర్ తదితరులు ఉన్నారు.

అనారోగ్యంతో సంఘమిత్ర మృతి

ప్రజాశక్తి-కార్వేటినగరం: మండలంలోని కత్తెరపల్లికి చెందిన సంఘమిత్ర శారధ(36) సోమవారం అనారోగ్యంతో మృతి చెందింది. కొన్నాళ్లుగా గుండెజబ్బుతో బాధపడుతూ చికిత్స పొందుతున్నట్లు స్థానికులు తెలిపారు. సోమవారం అస్వస్థతకు గురై మృతి చెందినట్లు తెలిపారు. వెలుగు ఎపిఎం తమ సిబ్బందితో కలసి శారధ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. రూ.60వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

బిఎస్ఎన్ఎల్ టవర్లు మంజూరు

ప్రజాశక్తి-కార్వేటినగరం: మండలంలోని వివిధ చోట్ల సెల్ టవర్లు ఏర్పాటు కాబోతున్నట్లు ఎంపిపి లతబాలాజి తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని గాజంకి, ఎర్రమరాజు, విజయమాంబాపురం గ్రామాలలో టవర్లు ఏర్పాటు అవ్వనున్నట్లు వివరించారు. ప్రజా అవసరాలకు సెల్ టవర్లు ఏర్పాటు చేయడానికి డిప్యూటి సిఎం నారాయణస్వామి, చిత్తూరు ఎంపి రెడ్డెప్ప కృషి చేసినట్లు చెప్పారు. స్థానిక సర్పంచ్ ధనంజయవర్మతో పాటు పలువురు ఎంపిపి వెంట ఉన్నారు.

కొండ మల్లేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని దుద్దే రామానాయుడు కండ్రిగ సమీపంలో అరుణగిరిపై వెలసిన కొండ మల్లేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చకులు స్వామి వారికి విశేష అభిషేకాలు చేసి సుందరంగా అలంకరించారు. ఆ తరువాత భక్తులకు దర్శనం కల్పించారు. దామకుప్పంకు చెందిన ధనుంజయరెడ్డి భక్తులకు అన్నదానం చేశారు.

ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ

భూమి పూజ చేస్తున్న కమిషనర్

ప్రజాశక్తి-పుంగనూరు: మున్సిపల్ సానిటరీ వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో ప్రహరీ నిర్మాణం చేస్తున్నట్లు కమిషనర్ నరసింహ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ఎన్జీవో కాలనీ వద్ద భూమిపూజ కార్యక్రమం చేపట్టారు. కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ వాహనాలు ఒకే చోట పార్కింగ్ చేసేందుకు వీలుగా స్థల కేటాయింపు జరిగిందన్నారు. నెల లోపు ప్రహరీ నిర్మాణం పూర్తి చేసామన్నారు. కార్యక్రమంలో స్టేట్ ఫోక్స్ అండ్ కల్చరల్ చైర్మన్ కొండవీటి నాగభూషణం, మున్సిపల్ చైర్మన్ అలీంబాషా, నాయకులు నాగేంద్ర, రహంతుల్లా, హేము, రాజేష్, జావిద్, సలమత్, రమణ, డిఈ మహేష్, ఎఈ కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు మృతి

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని తీర్థం గ్రామానికి చెందిన బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు ఏఎస్ వితలరావు సోమవారం మృతి చెందారు. ఆయన తీర్థం గ్రామంలో పలు ఆలయాల నిర్మాణం, అభివృద్ధికి కృషి చేశారు. పలు సేవా సహాయాలు అందించారు. పలువురు ఆయనకు సోమవారం నివాళులు అర్పించారు.

రామాలయానికి వెండి కిరీటాలు అందజేత

వెండి కిరీటాలు అందజేస్తున్న దాతలు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఇడదలవారిపల్లి రామాలయానికి దాతలు వెండి కిరీటాలను అందజేశారు. అదే గ్రామానికి చెందిన దాత గోపికృష్ణారెడ్డి సోమవారం రూ.2 లక్షలు విలువైన వెండి కిరీటాలను ఆలయానికి అందించారు. దాతలను ఆలయ కమిటి సభ్యులు సత్కరించారు.

విషజ్వరాలతో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: విషజ్వరాలతో గ్రామీణులు అప్రమత్తంగా ఉండాలని సిహెచ్‌వో శ్రీనివాసులు అన్నారు. సోమవారం జ్వరాలపై ఇంటింట సర్వే నిర్వహించారు. ప్రజలకు పలు సూచనలు చేశారు. ఏఎన్ఎం జీవలక్ష్మి, ఎల్ఎంహెచ్‌పి తేజ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వంట సామాగ్రి పంపిణీ

ప్రజాశక్తి-సోమల: మండలంలోని పలు పాఠశాలలకు వంట సామాగ్రిని అధికారులు పంపిణీ చేశారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా అన్ని పాఠశాలలు వంట పాత్రలు వచ్చినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

నేత్రదానం చేసిన లక్ష్మమ్మ

ప్రజాశక్తి-యాదమరి: యదమరి మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన లక్ష్మమ్మ(83) రక్తపోటుకు గురై ఈ నెల 1వ తేదీన తిరుపతి రుయా ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేయి ంచుకొని, చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. ఈ క్రమంలో వైద్యుల సూచనల మేరకు లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు నేత్ర దానం చేయడానికి అంగీకరించారు. వైద్యులు నేత్రాలను సేకరించిన అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆమె నేత్రాలు మరొకరికి కంటి చూపుచూపునివ్వనున్నాయని కుటుంబసభ్యులు తెలియజేశారు.

ఉపాధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయండి

- అధికారులను ఆదేశించిన పిడి గంగాభవాని

సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధి హామీ పిడి గంగాభవాని

ప్రజాశక్తి-యాదమరి: ఉపాధిహామీ పనులకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉపాధిహామీ పథకం జిల్లా పిడి గంగాభవాని అధికారులను ఆదేశించారు. మండలంలోని దాసరపల్లి ఎస్టీ కాలనీలో సోమవారం ఉపాధి కూలీలతో ఆమె మాట్లాడారు. వంద రోజుల పని తప్పకుండా కల్పిస్తామని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. చేసిన పనులకు బిల్లులు అందుతున్నాయా, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో సమీక్షించారు. ఎపివోలు, టిఎలు, విధిగా క్షేత్ర స్థాయి పనులను పరిశీలించి కూలీలకు పనులు కల్పించాలన్నారు. వ్యవసాయ రైతులకు ఫాంఫండ్స్, హార్టికల్చర్, మామిడి చెట్ల చుట్టూ కందకాలు, సెరికల్చర్ పండ్ల తోటల పెంపకం, నీటిని నిలవకుంటలు, ఊట కుంటలు రైతులకు కావలసిన పనులు 60 శాతం తక్కువ కాకుండా గుర్తించాలన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ఆర్ఎం వర్క్స్ సహజ వనరులు ఉపయోగపడే పనులను 40 శాతం మేర గుర్తించాలన్నారు. ఏపీవోలు అసిస్టెంట్లు ఉపాధి పనుల పర్యవేక్షణ విధిగా చేపట్టాలన్నారు నేషనల్ మస్టర్ మానిటరింగ్ సిస్టం యాప్‌లో క్షేత్రస్థాయిలో పనులు జరుగుతున్న ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. ప్రాంతాల్లో 20 మందికి పైగా కూలీలు పనులు చేస్తుంటే ప్రతిరోజు రెండుసార్లు పని ప్రదేశాల్లో ఫోటోలు తీసి యాప్‌లో నమోదు చేయాలన్నారు. బిల్లుల చెల్లింపుల్లో అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ బాల, టెక్నికల్ అసిస్టెంట్ మధు, ఈసీ రమ్య, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

విన్నవించాం.. పరిష్కరించండి

- స్పందనకు వినతుల వెల్లువ
- సమస్యలపై 315 అర్జీలు అందజేత

అర్జీలు స్వీకరిస్తున్న జెసి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లా నలుమూలల నుంచి వివిద రకాల సమస్యలతో ప్రజలు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన స్పందనకు అర్జీ పెట్టుకున్నారు. సమస్యను వివరించి వాటిని పరిష్కరించాలని జిల్లా అధికారులకు మొరపెట్టుకున్నారు. కాగా స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి అక్కడిక్కడే అధికారులు ఆదేశించారు. ప్రధానంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 225, మండల లెవెల్ కోఆర్డినేటర్ కమిటి 8, ఉపాధి కల్పనశాఖ 1, ఎపిఎస్పిడిసిఎల్ 1, చిత్తూరు నగరపాలక సంస్థ 2, ఎస్‌హెచ్‌ఓ వెదురుకుప్పం 1, పోలీస్‌శాఖ 5, చీఫ్ ప్లానింగ్ శాఖ 1, డిసిసిబి 1, డిఎస్ఎల్‌వో 1, పలమనేరు మున్సిపల్ సంస్థ 1, విబిన్న ప్రతిభావంతుల శాఖ1, డిఎంఅండ్‌హెచ్‌వో 1, డిఎస్‌వో 1, ఆరోగ్యశ్రీ 1, మండల పరిషత్ చిత్తూరు 1, మండల పరిషత్ సదుం1, విద్యా శాఖ 1, మండల ప్రజాపరిషత్ రామకుప్పం1, పుంగనూరు మున్సిపల్ సంస్థ 1, డిఆర్‌డిఏ 3, డిసిహెచ్‌ఎస్ 1, డిఎస్‌పి పోలీస్ శాఖ పలమనేరు 3, ఏడి సర్వే 1, కుప్పం మున్సిపల్ సంస్థ 1, ఏపిఎస్ మైనారిటీ కార్పొరేషన్1, హౌసింగ్‌శాఖ 2, పెన్షన్, రేషన్‌కార్డులు తదితర 45 అర్జీలు అందినట్లు తెలిపారు. మొత్తంగా 315 అర్జీలు అందినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో రాజశేఖర్, డిప్యూటీ కలెక్టర్ భవానీ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీప్రసన్నలు అర్జీలను స్వీకరించారు.

ఉపాధ్యాయుల సమస్యలపై డిఈవోకు యూటిఎఫ్ వినతి

డిఈవోకు వినతి పత్రం అందజేస్తున్న యూటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఉపాధ్యాయ సమస్యలపై యుటిఎఫ్ జిల్లా నాయకత్వం సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి విజయంద్ర రావును కలిసి వినతి పత్రం అందించారు. యుటిఎఫ్ నాయకులు జీవీ రమణ, సోమశేఖర్‌నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నిర్వహణకు కసరత్తు ప్రారంభిస్తున్న నేపథ్యంలో చిత్తూరు జిల్లాలో ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు ప్రదర్శించడానికి రాబోవు సంవత్సరాల్లో రిటైర్డ్ అయ్యే వారిని దృష్టిలో పెట్టుకొని ఖాళీలు సేకరించాలన్నారు. వచ్చే క్యాలెండర్ సంవత్సరంలో రిటైర్ అయ్యే ఉపాధ్యాయులను క్యాడర్ల వారీగా రిటైర్మెంట్ నోటీసులు తయారు చేయాలన్నారు. జిల్లాలో 2023 జనవరిలో సబ్జెక్ట్ టీచర్స్ పేరుతో రూ.2500 అలవెన్స్‌తో పదోన్నతులు చేపట్టారన్నారు. అలవెన్స్‌ను మంజూరు చేయడానికి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి ఖజానా అధికారులకు ఉత్తర్వులు పంపాల్సి ఉందన్నారు. ఆ ఉత్తర్వులను పంపడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ చేపట్టిన నేపథ్యంలో స్థానికంగా మండల విద్యాశాఖ అధికారులు తమ ఇష్టానుసారంగా వేశారన్నారు. ఈ అసంబద్ధమైన వర్క అడ్జస్ట్మెంట్ రద్దు చేసి విద్యార్థులు ఉపాధ్యాయుల రేషియోను దృష్టిలో పెట్టుకొని పునరుద్ధరించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సి.విజయేంద్రరావుకి యూటిఎఫ్ జిల్లా శాఖ విన్నవించారు. గౌరవాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, మహిళా కన్వీనర్ సరిత, సభ్యులు పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

పది ఓట్లు ఉన్న డోర్ నంబర్లను పరిశీలించండి

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఒకే డోర్ నెంబర్‌లో 10 మంది ఓటర్లు ఉన్న గృహాలను మళ్ళీ ఒక్కసారి పరిశీలించాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం డిఆర్‌ఓ యన్.రాజశేఖర్‌తో కలసి జిల్లాలోని నియోజకవర్గాల వారిగా ఓటర్ జాబితా తయారీపై నియోజకవర్గ , మండల ప్రత్యేక అధికారులు, మండల తహశీల్దార్లుతో జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జెసి మాట్లాడుతూ ఒకే డోర్ నెంబర్ లో 10మంది ఓటర్లు ఉన్న గృహాలను మళ్ళీ ఒక్కసారి నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు మండల తహశీల్దార్లు పరిశీలించాలన్నారు. ఒకే రేషన్ కార్డులో 10మంది ఓటర్లు ఉంటే అది నిజమని, ఒకే ఇంటిలో 10మంది ఓటర్లు ప్రస్తుతం వుండరని, ఒక్క వేళా 10 మంది ఓటర్లు ఉంటే ఉన్న డోర్ నెంబరుకు బై ఒక్కటని డోర్ నెంబర్ ఇవ్వాలని సంబందితా అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారిగా ఉన్న ఓటర్ జాబితాలో మరణించిన, ఒక్క చోట నుండి వేరే చోటకు వెళ్లిన, డోర్ నెం లేకుండా ఉన్న ఓటర్లును, 100 సంవత్సరాలపై బడిన ఓటర్లును జాగ్రత్తగా పరిశీలించి జాబితా తయారుచేసి మంగళవారం సాయంత్రానికి కలెక్టరేట్‌కు పంపించాలని సంబందిత తహశీల్దార్లను ఆదేశించారు. భార్య, భర్త ఇద్దరు ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటర్లగా ఉండేలా చూడాలన్నారు. ఒకవేళ ఎక్కడైనా భార్యాభర్త వేరే వేరే పోలింగ్ కేంద్రాలలో ఉంటే వాళ్ళిద్దరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకొనెల ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఇంకా ఎక్కడైనా నెట్ వర్క్ కనెక్టివిటీ లేని పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, ఆప్రాంతంలో ఏనెట్ వర్క కనెక్టివిటీ అవుతుందో (పని చేస్తుందో) పరిశీలించి నివేదికను కలెక్టరేట్ కు పంపించాలన్నారు. ఓటర్ జాబితాకు సంబంధించి వివిధ పత్రికల్లో అడ్వార్స్ ఐటమ్ వస్తే వెంటనే సంబంధిత పేపరుకు మరుసటిరోజే రిజాయిండర్ ఇవ్వాలని తహశీల్దార్లను ఆదేశించారు. ఓటర్ జాబితాకి సంబంధించి రాజకీయ పార్టీ నాయకులు ఫిర్యాదు చేసిన వాటిపై కూడా నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంకా ఓటర్ జాబితాలో చనిపోయిన, వివాహాలు జరిగి వేరే చోటికి వెళ్లిన అలాంటి పేర్లును ఓటర్ జాబితా నుండి తొలగించాలని సంబందితా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్, రబ్బానీ బాషా, రవీంద్రనాద్ రెడ్డి, భవాని, కలెక్టరేట్ ఎలక్షన్స్ సంబంధించి పర్యవేక్షకులు మురళి, వెంకటేశ్వర్లు, బ్యుల, డియల్ డి ఓ రవికుమార్, మండలాల నుండి ఆర్డీఓ లు మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప యాత్రకు ఆరేళ్లు పూర్తి.. వైసిపి సంబరాలు

సదుంలో వైసిపి సంబరాలు

ప్రజాశక్తి-సదుం: సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరేళ్లపుడు ప్రతిపక్ష హోదాలో చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు ఆరేళ్లు పూరైన సందర్భంగా సోమవారం సదుం బస్టాండులో వైసిపి నేతలు సంబరాలు జరుపుకున్నారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి శ్రేణులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో సదుం జెడ్పిటిసి సోముశేఖర్‌రెడ్డి, ఎంపిపి యల్లప్ప, వైస్ ఎంపిపి ధనంజయరెడ్డి, సింగల్ విండో చైర్మన్ సి.ఎం.తిమ్మారెడ్డి, వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి రమేష్‌రెడ్డి, నాయకులు రెడ్డెప్పరెడ్డి, ఖాజాపీర్, సర్పంచి ఉషారాణి, మాజీ సర్పంచ్ సయ్యద్ బాషా, ప్రకాష్‌రెడ్డి, జి.వి రమణయ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చౌడేపల్లి:** ప్రజా సంకల్ప యాత్రకు ఆరేళ్ల పూర్తయిన సందర్భంగా చౌడేపలిల్లో వైకాపా మండల అధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు, జెడ్పిటిసి నడింపల్లి దామోదర్‌రాజు, ఎంపీపీ గాజుల రామ్మూర్తి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రామ్‌భరత్, నాయకలు వరుణ్, కళ్యాణ్‌భరత్, కృష్ణారెడ్డి, వరద గోవిందయ్య, తొండా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - క్యాంపస్ : ఈ నెల 8వ తేదీ నిర్వహించనున్న రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు నాయకులు తిరుపతిలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండి చలపతి, ఎస్ఎఫ్ఐ మాధవ్, ఏఐవైఎఫ్ రామ కృష్ణ, పీడిఎస్యూ ఆది మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆత్మగౌరవాన్ని కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విద్యార్థి ,యువజన నాయకులు 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టకుండా జరుగుతున్న ఆత్మగౌరవ పోరాటం నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలకు పిలుపునిచ్చామన్నారు.

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పోరాడిన అమరవీరుల త్యాగాలు స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల చైతన్యం కల్పించి ఐక్యం చేస్తామన్నారు. కరువుకు నిలయమైన రాయలసీమ ప్రాంతం కడపలో విభజన హామీలు అమలు చేయాలని రాష్ట్రంలోని బిజెపి నేతలు మోడీని ప్రశ్నించకపోవడం సిగ్గుచేటు అన్నారు.

మరోవైపు రాష్ట్ర ప్రయోజనాల కంటే ముఖ్యమంత్రికి వ్యక్తిగత ప్రయోజనాలు ఎక్కువ అయ్యాయన్నారు. కేసుల భయంతో మోడీ ముందు మోకరిల్లుతున్నారని దుయ్యబట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక యువతకి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ, కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 8వ తేదీ న రాష్ట్రవ్యాప్తంగా కేజీ టు పేజీ వరకు జరిగే విద్యాసంస్థల బంద్ కు జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, మేధావులు, ప్రజలు ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి, అక్బర్, శివ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నవీన్, సుందర్ రాజు, ఓమ్ రాజ్, హరి కృష్ణ, వినయ్,రంజిత్, యువ, గిరి, శ్రీను, ఏఐవైఎఫ్ శ్రీను, పీడిఎస్‌యు నాయకులు మహేష్ పాల్గొన్నారు.

అంతరాష్ట్ర రోడ్డు పూర్తిగా మరమ్మత్తులు చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న వాడ గంగరాజు

ప్రజాశక్తి-యాదమరి: అంతరాష్ట్ర రోడ్డును పూర్తిగా మరమ్మత్తులు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో జోడు చింతల రోడ్డును మరమ్మతులు చేయాలని గతంలో సిపిఎం, అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన చేశామన్నారు. అయితే స్పందించిన అధికారులు తూతూ మంత్రంగా మరమ్మత్తులు చేసి అర్థాంతరంగా ముగించేశారని మండిపడ్డారు. కేటాయించిన బడ్జెట్ సరిపోడంలేదని నాసిరకంగా గుంతలు పూడ్చడం జరిగిందన్నారు. నాసింకంగా జరిగిన పనిపై మండల సమావేశంలో సభ్యులు డిమాండ్ చేశారంటే ఏ స్థాయిలో అవినీతి జరిగిందో అర్థం అవుతోందన్నారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు చేశారో లేదో తెలియని పరిస్థితి ఉందన్నారు. ప్రస్తుతం మళ్లీ వర్షాకాలం ప్రారంభం కాబోతున్న దృష్ట్యా రోడ్డు మరమ్మతులు చేయకపోతే ఆయా ప్రాంత ప్రజలు నరకయాతను అనుభవించాల్సి ఉంటుందన్నారు. దీనిపై ఆర్‌అండ్‌బి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు వెంటనే జోక్యం చేసుకొని పూర్తిస్థాయిలో యాదమరి జోడి చింతల రోడ్డును మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మరోసారి ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

కార్వేటినగరాన్ని తిరుపతి జిల్లాలో కలపండి

- తుడా పరిధిలో ఉన్నా.. జిల్లాలోకి తీసుకోరేం.?
- జనసేన నేతల డిమాండ్

మీడియాతో మాట్లాడుతున్న జనసేన నేత పొన్నా యుగంధర్

ప్రజాశక్తి-వెదురుకుప్పం: అన్ని అర్హతలు ఉన్న కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో ఎందుకు కలపడం లేదని గంగాధరనెల్లూరు జనసేన పొన్నా యుగంధర్ అధికారులను ప్రశించారు. పలు గ్రామాల్లో మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలని విజ్ఞప్తి చేస్తూ ప్రజల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కార్వేటినగరం మండలం తుడా పరిధిలో ఉండగా తిరుపతి జిల్లాలో కలిపేందుకు అధికారులు చొరవ చూపడం లేదని అసహనం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి కర్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలిపేందుకు ప్రభుత్వానికి నివేదికలు పంపాలని డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో జనసేన ప్రత్యక్ష పోరాటానికి దిగుతుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో తిరుపతి జిల్లాలోకి మార్చేంత వరకు పోరాటాన్ని విరమించేది లేదని స్పష్టం చేశారు. అనంతరం మండలంలోని సురేంద్రనగరం, కొత్త దేరా కండ్రిగ, కొత్త ఇండ్లు, కృష్ణ సముద్రం, మునిరెడ్డి కండ్రిగ, జీలావారికండ్రిగ, కృష్ణాపురం, కేపి అగ్రహారం, యర్రమరాజుపల్లి, గాజంకి గ్రామాల్లో సంతకాల సేకరణ చేపట్టారు. నాయకులు శోభన్‌బాబు, రాజేష్, విజయ్, సెల్వి, రాఘవ, మహేందర్, సూర్యనరసింహులు, దేవా పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

- సిపిఎస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సమీర్ పిలుపు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: సిపిఎస్‌ను రద్దు చేసి పాత ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19వ తేదీన చిత్తూరులో ఆత్మగౌరవ సభ నిర్వహించనున్నట్లు సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సమీర్ తెలిపారు. సోమవారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఆత్మగౌరవ సభకు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన సమీర్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరిస్తానని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో హామీ ఇచ్చారన్నారు. పాలన చేపట్టి ఐదేళ్లు గడుస్తున్నా హామీని నెరవేర్చలేదని అసహనం వ్యక్తం చేశారు. సిపిఎస్‌ను రద్దు చేయకపోగా దాని స్థానంలో జిపిఎస్‌ను తీసుకొచ్చి ఇబ్బందులకు గురిచేశారన్నారు. జిపిఎస్ వల్ల ఒరిగిందేమీ లేదన్నారు. ఉద్యోగుల వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ చిత్తూరు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 19న స్థానిక సిపిఎస్ ఉద్యోగుల సంఘ కార్యాలయ సమీపంలోని మైదానంలో ఆత్మగౌరవ సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు ముక్తార్ అహ్మద్, అఫ్జల్‌బాషా, లక్ష్మీపతి, కిరణ్ నాదముని రూటా ప్రతినిధి మునీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన విజేతలకు బహుమతులు ప్రదానం

బహుమతులు ప్రదాన చేస్తున్న ఎస్పి

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా అక్టోబర్‌లో నిర్వహించిన వక్తృత్వ వ్యాస రచన పోటీల విజేతలకు సోమవారం ఎస్పి రిశాంత్‌రెడ్డి బహుమతులు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ ఉద్యోగుల పిల్లలకు వక్తృత్వ వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కాగా ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మొదటి బహుమానంగా రూ.5వేలు, ద్వితీయ బహుమానంగా రూ.3వేలు, తృతీయ బహుమానంగా రూ.2వేలు అందజేశారు. ప్రత్యేక బహుమతి క్రింద చిత్తూరు ఐ.టి.కోర్ టీం నందు హోంగార్డ్‌గా పని చేస్తున్న వసిం కుమారుడు అబ్దుల్‌బాసిత్ కు రూ.వెయ్యి బహుమతి ప్రదానం చేశారు.

చర్చి నిర్మాణాలకు జీజేఎం ట్రస్ట్ విరాళం

విరాళాన్ని అందజేస్తున్న ట్రస్ట్ చైర్మన్ జగన్మోహన్‌నాయుడు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: జిజేఎం ట్రస్టు ద్వారా స్థానిక వివిరెడ్డి కాలనీలోని గురజాల జగన్మోహన్ జిజేఎం ట్రస్ట్ చైర్మన్ స్వగృహంలో ఫౌండేషన్ తరపున గుడిపాల మం డలం గొల్లమడుగు చర్చి నిర్మాణానికి రూ.50వేలు, మరకాళ్లకుప్పం గ్రామంలో చర్చి నిర్మాణానికి రూ.లక్ష విరాళాన్ని చర్చి కమిటీ పెద్దలకు జీజేఎం ట్రస్ట్ అధినేత జగన్మోహన్ నాయుడు అందించారు. అలాగే సిపిఐ పార్టీ మహిళా సమాఖ్య మహాసభలకు రూ.10వేలు విరాళంగా అందించారు. కార్యక్రమంలో గురజాల చెన్న కేశవనాయుడు, గుడిపాల మండలం మాజీ ఎంపీపీ నాగరాజుయాదవ్, మాజీ జెడ్పిటిసి మురళి నాయుడు, జయచంద్ర గౌడ్, ఏమాద్రి నాయుడు, జయచంద్ర నాయుడు, మార్కండేయాదవ్, మధుసూదన్ నాయుడు, ఎస్సీసెల్ అధ్యక్షులు శివకుమార్, యేసుదాసు పాల్గొన్నారు.

సిఎం చిత్రపటానికి జర్నలిస్టులు పాలాభిషేకం

పాలాభిషేకం చేస్తున్న జర్నలిస్టు నేతలు

ప్రజాశక్తి-చౌడేపల్లి: రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ కేబినెట్ ఆమోదం తెలపడంతో సోమవారం చౌడేపల్లిలో జర్నలిస్టు సంఘ నేతలు సిఎం చిత్రపటానికి పాలభిషేకా చేశారు. స్థానిక బస్టాండు కూడలిలో వైఎస్సార్ కూడలి వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఎంతో పాటు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేసి అభినందనలు తెలిపారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు లక్కూరి నాగరాజ, ఏపియూడబ్ల్యూజె జిల్లా కన్వీనర్ కడియాల మహేష్‌బాబు, జర్నలిస్టులు రసూల్, శ్రీనివాసులు, రమేష్‌బాబు, సతీష్‌బాబు, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

స్థల పరిశీలన చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి సోమల: మండలంలోని బోనమంద గ్రామంలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు అధికారులు సోమవారం స్థల పరిశీలన చేశారు. ఇటీవల జ్వరాలు ప్రబలి పలువురు గ్రామంలో అస్వస్థతకు గురైయ్యారు. ఈ విషయంగా అధికారులు నివేదికలు తయారు చేసి ఉన్నతాధికారులకు సమర్పించారు. స్వచ్ఛమైన నీరు అందించాల్సిన పరిస్థితి ఉండడంతో వెంటనే ఆర్వోప్లాంట్ ఏర్పాటుకు అధికారులు సమాయత్తమయ్యారు. ఎంపిడివో నాగరాజు, ఏపివో దినకరబాబు, హౌసింగ్ సిబ్బంది గణేష్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.